

కాటారం : ప్రచార ర్యాలీ తీస్తున్న బీఆర్ఎస్ నాయకులు



మల్హర్ : కొండంపేటలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# ఆలోచించి ఓటు వేయాలి

- అభివృద్ధి, సంక్షేమం బీఆర్ఎస్‌తోనే సాధ్యం
- బీఆర్ఎస్ నాయకులు జక్కు రాకేశ్, జనార్దన్
- జోరుగా ఇంటింటా ప్రచారం, ర్యాలీ

కాటారం, నవంబర్ 13 : ఆలోచించి ఓటు వేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట జనార్దన్, రాష్ట్ర యువ నేత జక్కు రాకేశ్ కోరారు. మండల కేంద్రంలో సోమవారం ఇంటింటికీ వెళ్లి పార్టీ మ్యానిఫెస్టోలోని అంశాలను వివరించారు. అంతకుముందు గ్రామంలో ప్రచార రథంతో ర్యాలీ తీశారు. కారు గుర్తుకు ఓటు వేసి పుట్ట మధూకర్‌ను గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు సౌజన్యరెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు పీ సడవలి, మండల ఉపాధ్యక్షుడు రాంచందర్, నాయకులు జోడు శ్రీనివాస్, ఐలి రాజబాబు, రాజబాబు, సంతోష్, శ్రీలక్ష్మీ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

### మహాముత్తారంలో..

మహాముత్తారం : మండల వ్యాప్తంగా బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారం ముమ్మరంగా సాగుతున్నది. సోమవారం మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో గులాబీ శ్రేణులు ప్రచారం చేశాయి. బీఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, మంథని నియోజకవర్గంలో పుట్ట మధు చేసిన సేవా కార్యకమాలను వివరించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మాజీ సభ్యుడు మందల రాజిరెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ ఆర్ స్వామి, మండల ప్రచార కమిటీ కన్వీనర్ పక్కల రాజబాపు, నాయకులు రాజబాపు తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి.. సంక్షేమం

మహదేవపూర్ : మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారం జోరుగా చేస్తున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీపతిబాపు, ఉప సర్పంచ్ సల్మాన్‌ఖాన్, మండల యూత్ అధ్యక్షుడు అలీంఖాన్, సర్పంచ్ చిన్న మల్లయ్య, ఉప సర్పంచ్ చేకుర్తి శ్రీనివాస్, మహిళా డివిజన్ అధ్యక్షురాలు గీత, యూత్ పట్టణ అధ్యక్షుడు రాజశేఖర్, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు లింగాల రామయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు జక్కయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీహరి, తడకల రమేశ్, గట్టయ్య పాల్గొన్నారు.

### రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే..

మల్హర్ : మండల వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేశారు. మ్యానిఫెస్టోను వివరిస్తూ పుట్ట మధూకర్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. అభివృద్ధి, సంక్షేమం పుట్ట మధూకర్‌తోనే సాధ్యమవుతుందన్నారు. బీఅర్ఎస్ మండల అధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి, నాయకులు కోట రవి, మల్క ప్రకాశ్ ఆధ్వర్యంలో ప్రచారం ముమ్మరం చేశారు. రాష్ట్రంలో రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, మరోసారి కేసీఆర్ సీఎం కావడం ఖాయమన్నారు. ఆయన నాయకత్వంలో ఎమ్మెల్యేగా పుట్ట మధూకర్‌ను గెలిపించుకుంటే నియోజకవర్గానికి ఎంతో మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యుడు అయూబ్‌ఖాన్, సర్పంచ్ అడ్డూరి కుమారస్వామి, ఎస్టీ సెల్ అధ్యక్షుడు గుంటి రమేశ్, నాయకులు పంచిక మల్లేశ్, వేల్పుల శేఖర్, గట్టయ్య పాల్గొన్నారు.



కల్యాణం నిర్వహిస్తున్న పూజారులు

## వైభవంగా లక్ష్మీనరసింహస్వామి కల్యాణం

రేగొండ, నవంబర్ 13 : మండలంలోని కొడవటంచ గ్రామంలోని లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో ఆదివారం స్వాతి నక్షత్రం సందర్భంగా అలయ ఆర్చకుడు బుచ్చామాచార్యుల ఆధ్వర్యంలో కల్యాణ వేడుకలు నిర్వహించారు. స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి, యాగాలు చేశారు. అనంతరం స్వామి వారిని పల్లకీసేవ నిర్వహించారు. కార్యక్రమంలో ఈవో బిళ్ల శ్రీనివాస్, ధర్మకర్తలు గైని కుమారస్వామి, పోగు సుమన్, సిబ్బంది కే రవీందర్, గోరంటల శ్రావణ్, రవి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న లక్ష్మణ్‌నాయక్

## మూడోసారి బీఆర్ఎస్ విజయం ఖాయం

### పార్టీ మండల అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్

గార్ల, నవంబర్ 13 : మూడోసారి బీఆర్ఎస్ విజయం ఖాయమని పార్టీ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్‌నాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బీఆర్ఎస్ ఇల్లెందు ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ హరిప్రియా నాయక్ గెలుపునకు కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి అభివృద్ధి సంక్షేమ పథకాలు వివరించాలన్నారు. ఎమ్మెల్యే హరిప్రియానాయక్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మూడు శివాజీ చౌహాన్, ఎంపీటీసీ శీలంశెట్టి రమేశ్, ఆర్బీఎస్ మండల అధ్యక్షుడు పానుగంటి రాధాకృష్ణ, పట్టణ అధ్యక్షుడు గాజుల గణేశ్, మండల కో అప్షన్ ఖాదిర్ బాబా, జిల్లా ఆత్మ కమిటీ వైస్ చైర్మన్ మందనపు భాస్కర్‌రావు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# టూరిస్టులు కావాల్నా.. ప్రజల్లో ఉండే పెద్ది కావాల్నా?

- అభివృద్ధి కొనసాగాలంటే సుదర్శన్‌రెడ్డిని గెలిపించాలె
- నర్సంపేట ప్రజా ఆశీర్వాద సభలో బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్

వరంగల్, నవంబర్ 13 (నమస్తేతెలంగాణ) : ఆరునూరైనా మళ్లీ ఎక్కువ సీట్లతో గెలిచి బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని, బీఆర్ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డిని గెలిపిస్తే నర్సంపేట నియోజకవర్గానికి లాభం జరుగుతుందని ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు అన్నారు. 'పెద్ది సుదర్శన్‌రెడ్డిని గెలిపించండి, మీకు కావాల్సిన పనులు చేసే బాధ్యత నాది' అని స్పష్టం చేశారు. పెద్ది అధ్యక్షతన సోమవారం నర్సంపేట శివారు నర్సాపురంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో పెద్ద సంఖ్యలో తరలివచ్చిన ప్రజలనుద్దేశించి సీఎం కేసీఆర్ ప్రసంగించారు. సభకు హాజరైన ప్రజలను చూశాక ఇక్కడ పెద్ది కచ్చితంగా భారీ మెజారిటీతో గెలిచిపోయాడని అర్థమవుతోందని, అరవై ఏండ్ల నాటి కల పాకాలకు గోదావరి నీళ్లను సుదర్శన్‌రెడ్డి సాధించిండని చెప్పారు. పాకాలకు గోదావరి జలాల డిమాండ్‌ను గతంలో ఎవరూ తీర్చలేకపోయారని, ఎమ్మెల్యేగా పెద్ది పాకాలకు గోదావరి జలాలను తెచ్చి నర్సంపేట నియోజకవర్గ ప్రజల కలను సాకారం చేశారని గుర్తుచేశారు. నర్సంపేట నియోజకవర్గంలో గతంలో యాసంగి 30 నుంచి 35 వేల లోపు ఎకరాల్లో పంట పండితే ఇపుడు గోదావరి జలాలు వచ్చిన తర్వాత 1.35 లక్షల ఎకరాల్లో పంట పండుతోందని, పాకాల కింద పంటలకు ఢోకా లేకుండా చేశాడన్నారు. పెద్ది కోరిక మేరకు ఎన్నికల తర్వాత పాకాల, రంగాయ చెరువుల కాలువలను బాగు చేసుకుందామని, నర్సంపేట పట్టణం చుట్టూ రింగ్ రోడ్డు కూడా వేసుకుందామని చెప్పారు. సుదర్శన్‌రెడ్డి గెలిచిన తర్వాత తాను ఇక్కడికొచ్చి నియోజకవర్గానికి కావల్సిన పనులు చేసే బాధ్యత తనదని తెలిపారు. కచ్చితంగా దీన్ని జనంలో చర్చ పెట్టాలని, పెద్ది కమిట్‌మెంటును చూడాలని కేసీఆర్ విజ్ఞప్తి చేశారు. పెద్ది సుదర్శన్‌రెడ్డి హైదరాబాద్‌కు కూడా రాడని, వస్తే కారు అక్కడ ఆగదని, తెల్లారేసరికే నర్సంపేటకు వస్తాడని చెప్పారు.

### పెద్ది అడిగితే మెడికల్ కాలేజీ

జిల్లా వైద్యశాలను నర్సంపేటకు తెచ్చింది సుదర్శన్‌రెడ్డేనని, వరంగల్ జిల్లా కోటాలోని మెడికల్ కాలేజీ నర్సంపేటలో పెట్టాలని పెద్ది అడిగితే మంజూరు చేశామని సీఎం చెప్పారు. దీంతో నర్సంపేటకు ప్రత్యేకత ఏర్పడిందని చెప్పారు. పదేళ్ల నుంచి నర్సంపేట నియోజకవర్గం ప్రశాంతంగా ఉందని, పెద్ది సుదర్శన్‌రెడ్డి నాయకత్వంలో పనులు జరుగుతున్నాయని కేసీఆర్ వివరించారు. సమైక్యవాదులు వస్తమంటే నర్సంపేట ప్రజలు నిరసన తెలిపారని గుర్తు చేశారు. 'వైఎస్ షర్మిల డబ్బు కట్టలతో పెద్ది సుదర్శన్‌రెడ్డిని ఓడిస్తదట, డబ్బు కట్టలు గెలువొద్దు 24 గంటల కరెంటు గెలువాలె.. పరాయి రాష్ట్రమోళ్లొచ్చి డబ్బు సంచులతో ఓడిద్దామంటే మనం ఓడిపోదామా? ఆలోచించాలె' అని ప్రజలను కోరారు. సుదర్శన్‌రెడ్డిని గత ఎన్నికల్లో గెలిపించి మంచి పనిచేశారని, ఆయన నాయకత్వంలో పనులు బాగా జరిగాయన్నారు. సభలో మంత్రి సత్యవతి రాథోడ్, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, ఎమ్మెల్సీ మధుసూదనాచారి, రాష్ట్ర జలవనరుల సంస్థ చైర్మన్ వీ ప్రకాశ్, ఎంపీలు మాలోత్ కవిత, దయాకర్, జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న, మాజీ ఎంపీ సీతరాంనాయక్, మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజనీకిషన్, ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్, జడ్పీ వైస్‌చైర్మన్ ఆకుల శ్రీనివాస్, రాయిడి రవీందర్‌రెడ్డి, నల్లా మనోహర్‌రెడ్డి, డాక్టర్ లెక్కల విద్యాసాగర్‌రెడ్డి, ఎంపీపీలు వేములపల్లి ప్రకాశ్‌రావు, ఊడుగుల సునీత, రమేశ్, కాట్ల కోమల, జడ్పీటీసీలు పత్తినాయక్ తదితరుపాల్గొన్నారు.

### కాంగ్రెస్‌కు విజన్ లేదు

#### బీఆర్ఎస్ నర్సంపేట అభ్యర్థి, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నర్సంపేట : అభివృద్ధిపై కాంగ్రెస్ నాయకులకు విజన్ లేదని, వారి చేతిలో నర్సంపేట అభివృద్ధి చెందదని నర్సంపేట బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. సభలో ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఇద్దరు మాజీ ఎమ్మెల్యేలు తనను ఓడించేందుకు ప్రతి ఎన్నికల్లో ఒక్కటవుతున్నారన్నారు. ఈ నాయకులు ఎన్నికలు రాగానే నియోజకవర్గానికి వస్తున్నారని, ఎన్నికల తర్వాత ప్రజలకు కనిపించకుండా పోతున్నారని దుయ్యబట్టారు. కరోనా సమయంలోనూ ఈ నాయకులు ఇంటికి తాళం వేసుకొని లోపల ఉన్నారని, ప్రజలు ఆపదలో ఉంటే పట్టించుకున్న పాపాన పోలేదని మండిపడ్డారు. ఇద్దరు నాయకులకు అభివృద్ధిపై ప్రణాళిక లేదన్నారు. తనకు వాటాలు, కోటాలు లేవని, తాను రౌడీని కాదని, ప్రజల మధ్యే ఉంటున్నానని చెప్పారు. ప్రజలతోనే ఎక్కువ కాలం ఉన్నానని, నర్సంపేటలోనే నివాసం ఏర్పాటు చేసుకున్నానని, తాను హైదరాబాదో, హన్మకొండ నుంచో రావడం లేదని చెప్పారు. ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకుంటూ పరిష్కరించేందుకు కృషి చేస్తున్నానని పేర్కొన్నారు. తనను ఎమ్మెల్యేగా గెలిపించిన ఒక్క టర్మ్‌లోనే ఎంతో అభివృద్ధి చేసి చూపించానని తెలిపారు. కరోనాతో ప్రజలు బాధ పడుతుంటే ప్రజల మధ్యే ఉంటూ ఐసోలేషన్ సెంటర్లు ఏర్పాటు చేసి 1079 మందిని రక్షించినట్లు తెలిపారు. సొంత నిధులతో ప్రత్యేకంగా ఆక్సిజన్ సిలిండర్లను కొనుగోలు చేయించానని గుర్తుచేశారు. ఎక్విప్‌మెంట్ కూడా సమకూర్చానని వివరించారు.తనకు కూడా మూడు సార్లు కరోనా వచ్చిందని గుర్తుచేశారు. నర్సంపేటలో మెడికల్ కళాశాల, జిల్లా వైద్యశాల, క్రిటికల్ కేర్ యూనిట్, హార్టీకల్చర్ రీసెర్చ్ సెంటర్, డయాగ్నస్టిక్ సెంటర్ ఏర్పాటు చేశానని చెప్పారు. కొన్ని పనులు పెండింగ్‌లో ఉన్నాయని, మరికొన్ని టెండర్ దశలో ఉన్నాయని, తాను మళ్లీ ఎమ్మెల్యేగా గెలిస్తే వాటిని త్వరలోనే పూర్తి చేయిస్తానని చెప్పారు. రూ.180 కోట్లతో నర్సంపేట పట్టణాన్ని అభివృద్ధి చేశానని వివరించారు. ఉద్యమ కాలంలో నర్సంపేటలో తిరిగిన కేసీఆర్, ఇక్కడి ప్రజల జీవనస్థితిని చూశారని గుర్తుచేశారు. మళ్లీ తనను గెలిపించి కాంగ్రెస్ నాయకుల డ్రామాలను తిప్పికొట్టాలని ప్రజలను కోరారు.

### కంటి సమస్యే కారణం

ఉద్యమ కాలంలో వరంగల్ జిల్లా టీఆర్ఎస్ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు తనను పోలీసులు అరెస్టు చేయడం, వాటర్ క్యానన్లతో దాడులు చేయడం వల్ల తన ఒళ్లంతా హూనమైందని, ఒక కంటికి కూడా గాయమై కనిపించని పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. అందువల్లే ఎవరైనా నమస్తే పెడితే గుర్తించే పరిస్థితి ఉండడం లేదని, దీంతో ఎదుటివాళ్లు తప్పుగా అర్థం చేసుకుంటున్నారని చెప్పారు. కంటి సమస్యతోనే ఇలా జరుగుతున్నదని, ఎక్కువ సేపు నిలబడినా, తిరిగినా కాళ్లు పనిచేయలేని పరిస్థితి ఉందని, ప్రజలు తనను తప్పుగా భావించదవద్దని కోరారు.



సభలో మాట్లాడుతున్న సీఎం కేసీఆర్, చిత్రంలో ఎమ్మెల్యే పెద్ది



క్రికెట్ పోటీలు ప్రారంభించి మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

## డీపీఎల్ మెగా క్రికెట్ టోర్నీ ప్రారంభం

కాటారం, నవంబర్ 13 : మండలంలోని ధన్వాడ గ్రామంలో ఐదు మండలాలకు నిర్వహించే డీపీఎల్ మెగా క్రికెట్ టోర్నీ సోమవారం బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు భూపెల్లి రాజు, తులిసెగారి దేవేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతకు క్రీడలు మానసిక, శారీరక దారుఢ్యంతో పాటు సమాజంలో మంచి గుర్తింపును తీసుకొస్తాయన్నారు. మాజీ సర్పంచ్ తొంబర్ల రమణ, ఉప సర్పంచ్ జంగిలి రమేశ్, యూత్ అధ్యక్షుడు ఏడుకొండలు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొండగొర్ల వెంకటస్వామి, కే అశోక్, వెంకటస్వామి, సతీశ్ పాల్గొన్నారు.

## లక్ష్మారెడ్డికి కన్నీటి వీడ్కోలు

మహదేవపూర్, నవంబర్ 13 : మండల పరిధిలోని బొమ్మాపూర్‌లో ఆర్బీఎస్ మండల అధ్యక్షుడు బండం లక్ష్మారెడ్డి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసిందే. ఆదివారం ఆయన అంత్యక్రియలకు పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ హాజరై నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాస్‌రావు, సర్పంచ్‌లు శ్రీపతిబాపు, ఓడేటి పద్మ, నాగుల లక్ష్మారెడ్డి, ఉప సర్పంచ్ సల్మాన్‌ఖాన్, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు అలీంఖాన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సైదులుకు ఘన నివాళి

గార్ల, నవంబర్ 13 : మండల కేంద్రంలోని సీపీఎం సీనియర్ నాయకుడు వేజెళ్ల సైదులు వర్ధంతిని సోమవారం మంగపతిరావు భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సైదులు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, సీపీఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.